**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.06.08-2018.**

# ఆటోను ఢీకొట్టిన ఆర్.టి.సి బస్సు ప్రమాదం కేసులో బస్సు డ్రైవర్‌కు జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కంకిపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన **క్రైం.నెం.132/2012, సెక్షన్ 304-ఎ, 337 ఐ.పి.సి** కేసులో కృష్ణా జిల్లా, ముదినేపల్లికి చెందిన అడవి దుర్గా శేష సాయి రాజా రామమోహన్ రావు(29)కు ది.06.08.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఋజువైనందున నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, గన్నవరం మండలం, చిక్కవరం గ్రామానికి చెందిన సంకూరి రాజేష్ తన పెద్ద, పెద్దమ్మ కూతురు, అల్లుడు, మరియు మనవడు మనవరాలు కలసి ది.02.07.2012వ తేది మధ్యహానం సుమారు 3.00 గంటలకు గన్నవరం నుండి కంకిపాడు వెళ్ళుటకు గాను ఉప్పులూరులో పేసింజర్ ఆటో ఎపి07టిబి5211 నెంబరు గల ఆటోలో పైవారందరు వెళ్ళుతుండగా పునాదిపాడు హైస్కూలు వద్దకు వచ్చు సరికి కంకిపాడు వైపు నుండి గుడివాడ వెళ్ళుతున్న ఎపి28జెడ్4757 నెంబరు గల ఆర్.టి.సి బస్సును నడుపుతున్న పై నిందితుడు అతి వేగంగా అజాగ్రత్తగా బస్సును నడిపి ఆటోను ఢీకొట్టడం వలన ఆటోలో ప్రయాణం చేస్తున్న గారపాటి కమలకుమార్(6) ప్రవాథస్ధలంలో చినిపోగా, గారపాటి నాగరాజు(30) హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళుతుండగా మార్గమద్యలో చనిపోవడం జరిగింది. మిగిలిన వారందరికి గాయాలు అవ్వగా సంకూరి రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంకిపాడు పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ బి.గుణరామ్ గారు కేసు నమోదు చేసి దార్యప్తుచేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితుడైన కృష్ణా జిల్లా, ముదినేపల్లికి చెందిన అడవి దుర్గా శేష సాయి రాజా రామమోహన్ రావు(29)పై కేసు నిరూపించ బడటంతో, ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ కె.శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో, 10 మంది సాక్షులను విచారించి ముద్దాయిపై నేరం ఋజువైనందున, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు, ఈ రోజు అనగా ది.06.08.2018న నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,500/లు జరిమాని విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---